83 ఏండ్ల వృద్ధురాలి నేత్రదానం

కొండాపూర్ : చందా నగర్‌లో 83 ఏండ్ల వృద్ధురాలి నేత్రదానానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. బీహెచ్‌ఈఎల్ రిటైర్డ్ ఉద్యోగి, చందానగర్ డివిజన్ రాజేందర్ రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు కుంట రఘుపతి రెడ్డి తల్లి రాజమణి (83), సోమవారం మృతి చెందడంతో, కుటుంబ సభ్యులు నేత్రదాన సంచాలకర్త అల్లం పాండురంగారావు, పులిపాటి సుధాకర్ నేను సంప్రదించి నేత్రదానానికి ముందుకు వచ్చారు. ఎల్వీ ప్రసాద్ కంటి హాస్పిటల్ సహకారంతో రాజమణి కండ్లను ఇద్దరు అంధులకు ప్రసాదించేలా ఏర్పాటు చేశారు. నేత్రదానానికి ముందుకు వచ్చిన రాజమణి కుటుంబ సభ్యులను నేత్రదాన సంచాలకులు ప్రత్యేకంగా అభినందించారు.

'ప్రజావాణి'లో సమస్యలు పరిష్కరించాలి

శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఉప కమిషనర్ ప్రశాంతి



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్ నరసింహ



సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో అధికారులతో ఉప కమిషనర్ మోహన్ రెడ్డి

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 28: ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలని శేరిలింగంపల్లి సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 6, ఇంజినీరింగ్ 2, పారిశుధ్యం 3, రెవెన్యూ 1, మొత్తం 12 ఫిర్యాదులు అందాయి. వివిధ విభాగాలలో నెలకొన్న సమస్యల పరిష్కార విన్నపాలను అధికారులు స్వీకరించారు. ఫిర్యాదులను వెంటనే సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి చర్యలు చేపట్టాలని ఉప కమిషనర్ ప్రశాంతి సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ సత్యనారాయణ, టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ, అధికారులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి జోన్‌లో 17 ఫిర్యాదులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 28 : కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో నిర్వహించిన ప్రజావాణికి 17 ఫిర్యాదులు వచ్చినట్లు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి 10, ఇంజినీరింగ్ విభాగానికి 5, రెవెన్యూ విభాగానికి 1, హెల్త్ అండ్ శానిటేషన్ విభాగానికి ఒక ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. మూసాపేట్ సర్కిల్ ఆఫీస్‌లో నిర్వహించిన ప్రజావాణికి మూడు ఫిర్యాదులు రాగా.. కూకట్‌పల్లి సర్కిల్ ఆఫీస్‌లో మూడు ఫిర్యాదులు వచ్చాయి. రెండు సర్కిల్ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదులన్నీ టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందినవే. ఫిర్యాదులన్నింటినీ పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఉప కమిషనర్లు వంశీకృష్ణ, గంగాధర్ తెలిపారు.

సమస్యలపై వెలువడిన ఫిర్యాదులు

కుత్బుల్లాపూర్ : ప్రజా సమస్యలపై కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల కార్యాలయంలో సాగిన ప్రజావాణిలో ఫిర్యాదులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా జంట సర్కిళ్ల కార్యాలయంలో 18 సమస్యలపై ఫిర్యాదులు అందినట్లు ఉప కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి తెలిపారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కిందిస్థాయి అధికారులకు సూచించారు.

సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి

మియాపూర్ : చందానగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్కిల్ ఉప కమిషనర్ మోహన్ రెడ్డి పలు విభాగాల అధికారులతో కలిసి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. డీసీ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను విన్నవించేందుకు ప్రజావాణి చక్కని వేదిక అన్నారు.

ప్రజలు అందించే సమస్యలపై అధికారులు తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలనలు పూర్తి చేసి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫిర్యాదుదారుకు తగు సమాచారం అందించాలని సూచించారు.ప్రజావాణి వినతులను నిర్లక్ష్యం చేయవద్దని ఉప కమిషనర్ మోహన్ రెడ్డి అధికారులు ఆదేశించారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ఇండోర్ షటిల్ కోర్టును ప్రారంభించి షటిల్ ఆడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

జీడిమెట్ల : క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని బీఆర్ఎస్ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. సోమవారం సుభాష్‌నగర్ డివిజన్ ఎస్.ఆర్. నాయక్ నందు రూ.2.90 కోట్ల వ్యయంతో నిర్మించిన ఇండోర్ షటిల్ కోర్ట్స్ క్రీడా ప్రాంగణాన్ని ఎమ్మెల్యే వివేకానంద్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పిల్లలు మొబైల్ ఫోన్లకు పరిమితం కాకుండా క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో సుభాష్ నగర్ మాజీ కార్పొరేటర్ సురేశ్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, శేషాచారి, దుర్గారావు, భాస్కర్‌రెడ్డి, హరిబాబు యాదవ్, నర్సింగ్‌రావు, శ్యామ్, గోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర రావు, పద్మ, అనిల్, శ్రీదేవి, సరిత, ఉమ, స్వర్ణ, ఎస్.ఆర్.నాయక్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సదానంద చారి, ప్రభాకర్, జనప్రియ భాస్కర్ రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

కార్మికులకు జీతాలు చెల్లించాలి

దుండిగల్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని స్థానిక బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మూడు నెలలుగా కార్మికులకు జీతాలు అందడం లేదని తెలుసుకున్న సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి ఆందోళనకు దిగారు.

వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు షురూ..

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 28 : కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ శ్రీలా పార్క్ ప్రైడ్ లోని శ్రీ మదలర్మేల్ మంగ, పద్మావతి సమేత శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయ త్రయోదశ వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఆరు రోజుల పాటు జరిగే వేడుకల కోసం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.

నేడు (మంగళవారం)ఉదయం సుప్రభాత సేవ, శ్రీవారిని అమ్మవార్లను పెండ్లి కుమారుని పెళ్లి కుమార్తెలను చేయుట, ధ్వజారోహణ పూజలు నిర్వహించనున్నారు. బుధవారం 108 కలశములతో ఏకాదశ పలరస స్నాపన, శ్రీవార్ల రాయబార మహోత్సవం, గురువారం శ్రీవార్ల శాంతి కల్యాణ మహోత్సవం, శుక్రవారం శ్రీవార్ల గరుడోత్సవం, శ్రీవార్ల ఉత్సవమూర్తుల ఊరేగింపు పూజలు, శనివారం మహా పూర్ణాహుతి, వసంతోత్సవం, చక్రస్నానం నిర్వహించడం జరుగుతుంది. ప్రజలందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ చైర్మన్ కుర్మయ్యగారి కొండలరావు కోరారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుదాం

జగద్గిరిగుట్ట : ప్రభుత్వం సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుదామని కాటికాపరి సంఘం నాయకులు అన్నారు. జగద్గిరిగుట్ట సీపీఐ కార్యాలయంలో సోమవారం కార్యాచరణపై చర్చించారు. కరోనా టైంలో ప్రాణాలకు తెగించి సేవ చేశామని ప్రస్తావించారు. ఆరోగ్యశ్రీకి బదులు స్పెషల్ ఆరోగ్యబీమా, చదువులో రాయితీ, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ నాయకులు కత్తుల దుర్గయ్య, కేశవులు, వెంకటస్వామి, రవి, పోచయ్య, లక్ష్మమ్మ, శ్రీను, వెంకటేశ్, సోమనాథ్,నాగరాజు, నరహరి పాల్గొన్నారు.

చెరువులకు మహర్దశ

మియాపూర్ :డి విజన్ పరిధిలోని చెరువులకు సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు .సుందరీకరణ పనుల ద్వారా చెరువులకు మహర్దశ పొట్టనున్నదని స్పష్టం చేశారు. పటేల్ కుంట ,నాయనమ్మ చెరువు, పెద్ద కుడి చెరువుల సుందరీకరణ పనులను మల్లిగవాడు సంస్థ ప్రతినిధులతో కలిసి ఆయన సోమవారం పరిశీలించారు. కార్పొరేటర్ నడుపు చెరువులలోకి మురుగునీరు రాకుండా నిలువరిస్తామని ప్రత్యేక డైవర్షన్ చానల్ కొనసాగుతున్నాయన్నారు. వాకింగ్ ట్రాక్, పరికరాలతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పుతాం అన్నారు.

కూచిపూడిలో గిన్నిస్‌రికార్డ్ అభినందనీయం

బాలానగర్ : నాట్యమయూరి కూచిపూడి డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సొంతం చేసుకోవడం అభినందనీయమని ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. సోమవారం అకాడమీ నిర్వహిస్తున్న నవ్య నాగ బండి గురువుల ఆధ్వర్యంలో 23 మంది రికార్డ్స్ సొంతం చేసుకోవడం శుభ పరిణామమన్నారు. వారికి పట్టా, జ్ఞాపికలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. హరినాథ్, గణేశ్‌చారి, రిషికేశ్, ప్రభు, బందేలి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైభవంగా ఆరాధనోత్సవాలు

బాలానగర్ : భగవాన్ శ్రీసత్య సాయిబాబా ఆరాధనోత్సవాలు ముగిశాయి. సమితి కన్వీనర్ శ్రీ కృష్ణమోహన్ రెడ్డి, మోహన్ రావు, రమణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఓల్డ్ బోయినపల్లిలో సుప్రభాత సేవ సంకీర్తనపై కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. సాయంత్రం సమితి కన్వీనర్, బాలవికాస్ గురువులు శ్రీమతి అనిత, ఉదయ్, మహిళా కో-ఆర్డినేటర్ రమాదేవి, బాలవికాస్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి పల్లకీ సేవ తర్వాత మంగళహారతితో కార్యక్రమం ముగించారు.

కరాటే పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

విజేతలతో బుడోకాయ్ శిక్షణ వ్యవస్థాపకుడు కామేశ్వరరావు

కుత్బుల్లాపూర్ : ఆత్మరక్షణకు కరాటే శిక్షణ ఉపయోగపడుతుందని కుత్బుల్లాపూర్ బుడోకాయ్ శిక్షణ వ్యవస్థాపకుడు కామేశ్వర రావు అన్నారు. సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ చాలెంజ్ మార్షల్ ఆర్ట్స్ నాన్ స్టాప్ స్పీడ్ పంచెస్ పోటీల్లో పాల్గొని సత్తా చాటిన కుత్బుల్లాపూర్ బుడోకాయ్ విద్యార్థులను అభినందించారు. పోటీల్లో రెండు వేల మంది విద్యార్థులు పాల్గొనగా కుత్బుల్లాపూర్ లో బుడోకాయ్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు మొదటి స్థానం రావడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించేందుకు, పోటీలు ఉపయోగపడతాయన్నారు. పోటీల్లో కట్టా తేజశ్రీ, దాసరి అక్షయ్, ధీరజ్ రతన్ రెడ్డి, కుశలవ, ఝాన్సీ, ప్రవీణ్ నాయక్, ప్రేమ్ కుమార్, చాలా హరీ రామ్ చంద్ర శేఖర్, అంకుష్, వందన ,సోహన్ వీర్, అనీల్, ప్రణీత్ రెడ్డి, కేశిరెడ్డి, వేదాన్ష్, నాగ సాయి, దేవ్ చరణ్, విశాల్, హరినాన్షి, త్రివేద్, దుర్గ పాల్గొన్నారు.

వాచ్‌మెన్‌పై పోకిరీల దాడి..

కేసు నమోదు

దుండిగల్ : వాచ్‌మెన్‌పై పోకిరీలు దాడికి పాల్పడిన ఘటన బాచుపల్లి పీఎస్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, శ్రీనివాస్‌నగర్ కాలనీలో కపాడియా అపార్ట్‌మెంట్‌లో సన్యాసిరావు వాచ్‌మెన్‌గా పనిచేస్తూ కుటుంబ సభ్యులతో ఉంటున్నారు. అతడి కొడుకుతో కొందరు క్రికెట్ ఆడే విషయంలో ఆదివారం సాయంత్రం గొడవ జరిగింది. ఆరుగురు యువకులు వాచ్‌మెన్ కొడుకుపై దౌర్జన్యానికి దిగగా అడ్డుకోపోయిన సన్యాసిరావు, అడ్డొచ్చిన కుటుంబసభ్యులపై దాడి చేశారు. ఘటనతో కొంత సేపు ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. బాధితుడి ఫిర్యాదు మేరకు బాచుపల్లి పోలీసులు ఆరుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఐదుగురు మైనర్లు ఉన్నట్లు పేర్కొంటున్నారు.

రోడ్డు విస్తరణ పనుల్లో ఉద్రిక్తత

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటలో రోడ్డువెడల్పు పనుల్లో ఉద్రిక్తత చోటుచేసుకున్నది.

వివరాల్లోకి వెళితే.. మల్లంపేట దగ్గర ఓఆర్ఆర్ ఎగ్జిట్ (4ఏ)ను ఏర్పాటు చేయడంతోపాటు, రద్దీ పెరుగడంతో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి బాచుపల్లి ప్రధాన కూడలి నుంచి బొరంపేట బొడ్రాయి వరకు 100 ఫీట్ల రోడ్డు విస్తరణకు బీ ఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టి నిధులు మంజూరు చేసింది. బాచుపల్లి నుంచి మల్లంపేట రత్నదీప్ వరకు, మల్లంపేట ఓఆర్ఆర్ నుంచి బొరంపేట బొడ్రాయి వరకు తొంబై శాతం పనులు పూర్తయ్యాయి. మల్లంపేట పరిధిలో 100 ఫీట్ల రోడ్డు కాస్త 60 ఫీట్ల రోడ్డుకు కుదించారు. ఆర్ అండ్ బీ అధికారులు పనులు మొదలుపెట్టడంతో గ్రామస్తులు, చిరువ్యాపారులు అడ్డుకున్నారు. అధికారులు సోమవారం పోలీస్ బందోబస్తుతో అక్రమనిర్మాణాలను తొలగించే ప్రయత్నం చేయగా ఉద్రిక్తతకు దారితీసింది. అయినా .. ఆక్రమణలను మున్సిపల్ అధికారులు తొలగించారు. కార్యక్రమంలో హెచ్ఎండీఏ, ఆర్ అండ్ బీ, మున్సిపల్ అధికారులు, పెద్ద సంఖ్యలో పోలీసులు పాల్గొన్నారు.

'మే డే' గోడపత్రిక ఆవిష్కరణ

గచ్చిబౌలిలో గోడ పత్రికను ఆవిష్కరించిన సీఐటీయూ నాయకులు

జగద్గిరిగుట్ట : పోస్టర్ ఆవిష్కరణలో సీపీఐ, భవన నిర్మాణ ప్రతినిధులు

శేరిలింగంపల్లి : మండల పరిధిలో గచ్చిబౌలి చౌరస్తా ఆటోస్టాండ్ వద్ద మే డే గోడపత్రికను సీఐటీయూ నాయకులు సోమవారం ఆవిష్కరించారు. శేరిలింగంపల్లి కార్యదర్శి కొంగరి కృష్ణ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రకుమార్ మాట్లాడుతూ.. మే 1న 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే పోరాటస్ఫూర్తితో చికాగో నగరంలో 1889, మే1 జరిగినటువంటి కార్మిక వర్గ పోరాటంలో ఎనిమిది గంటల పని దినం ఉండాలని వీరోచిత పోరాటంలో ఎందరో పాణ తర్పణం చేశారన్నారు. కార్మిక వర్గం మేడే ఉత్సవాలు జయప్రదం చేయాలని కోరారు కార్యక్రమంలో బాలు, సాంబ, వీరేశ్, సంతోష్, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట : హక్కులు కోల్పోయేలా చేస్తున్న చట్టాలపై పోరాడుతామని భవన నిర్మాణ కార్మికులు తెలిపారు. జగద్గిరిగుట్ట, రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్‌లో మే డే పోస్టర్లు ఆవిష్కరించారు. అదాని, అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాసే కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతామన్నారు. వేడుకల్లో కార్మికులు, అన్నివర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఏఐటీయూసీ, సీపీఐ, భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రతినిధులు శ్రీనివాస్, ఉమా మహేశ్, హరినాథ్ , ముసలయ్య, దుర్గయ్య వెంకటేశ్ పాల్గొన్నారు.

అంజయ్య నగర్ కాలనీ అసోసియేషన్ ఎన్నిక

కొండాపూర్ : అంజయ్య నగర్ కాలనీ నూతన అసోసియేషన్‌ను సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మోడల నరసింహసాగర్, జనరల్ సెక్రెటరీగా ప్రవీణ్ గుప్తా, ట్రెజరర్‌గా ఆత్మారావు గెలుపొందారు. అసోసియేషన్ సభ్యులను కాలనీ వాసులు సన్మానించారు.

మూసాపేట : ఉగ్రవాదాన్ని అణిచివేయాలని మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ అన్నారు. పెహల్గం ఉగ్రదాడిలో అమరులైన వారికి నివాళులర్పిస్తూ మూసాపేట చౌరస్తా నుంచి జనతా నగర్ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, పంచశీల ఉన్నత పాఠశాలల చైర్మన్ డి శ్రీనివాస్, నపారి చంద్రశేఖర్, నర్సింగరావు, బాబురావు తుకారం ఇనుగంటి రాజు, అరుణ్, జైరాజ్, రాము, వీరాచారి, చిరంజీవి, రమేశ్ పాల్గొన్నారు.

అల్లాపూర్ : కాశ్మీర్‌లోని పహల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి అమానుషమని మాజీ కార్పొరేటర్ సయ్యద్‌బాబు అన్నారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన అమరులకు నివాళులర్పిస్తూ సయ్యద్‌బాబు ఆధ్వర్యంలో అవంతి నగర్ తోట నివాసితులతో కలిసి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... ఉగ్రవాదం నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా తన గుణపాఠం చెప్పాలని అన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 28: కరాటే తో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని కేపీహెచ్బీ కాలనీ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు అన్నారు. కెపిహెచ్బి కాలనీ 4వ పేజ్ లో గాడ్స్ ఓన్ వారియర్స్ చోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ గ్రాండింగ్ టెస్ట్ ముగింపు వేడుకలకు కార్పొరేటర్ శ్రీనివాసరావు హాజరయ్యారు. వివిధ విభాగాలలో ప్రతిభను చాటిన చిన్నారులకు సర్టిఫికెట్లు, కరాటే బెల్టులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు కరాటే నేర్చుకోవాలని, ఆరోగ్యంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎం.కృష్ణారెడ్డి, జనగాం సురేష్ రెడ్డి, కోదండ రామయ్య, రుద్రం భాస్కర్, నిర్వాహకులు పృథ్వీరాజ్, అబ్దుల్ నబీ లు ఉన్నారు.

కష్టకాలంలో కార్మికులకు అండగా ఉంటా..

కేపీహెచ్‌బీ కాలనీ : కష్టకాలంలో కార్మికులకు అండగా ఉంటారని బీఆర్ఎస్ కార్మిక విభాగం నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాంధీనగర్ పారిశ్రామికవాడలో పీకేఎల్ లిమిటెడ్ కమిటీలో కార్మికుడు ప్రకాశ్ 20 ఏండ్లుగా పనిచేసి అనారోగ్యంతో మానేశాడు. రావాల్సిన గ్రాడ్యుయేట్ డబ్బులను ఇవ్వడంలో కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించగా బాధితుడు కార్మిక సంఘం నాయకులను ఆశ్రయించాడు. కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి రావలసిన గ్రాడ్యుయేషన్, నష్టపరిహారం డబ్బులు రూ.2.60 లక్షల చెక్‌ను రవి ఇప్పించారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నేతలు అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, కిరణ్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

This is to inform the general public that **M.Krishna Yadav** is the owner of Plot No. 10 and 17, land admeasuring 680 Sq.yds. in Survey No. 167, situated at Kondapur Village, Serilingampally Mandal, Ranga Reddy District who acquired the same vide Registered Sale Deed No. 7645/2004, Dated 14-07-2004 and Registered Rectification Deed No. 7749/2007, Dated 31-5-2007. The Original Registered Rectification Deed No. 7749/2007, Dated 31-05-2007 is lost.

Whosoever has found the above mentioned Original Documents and whoever has got any claims or rights over the above mentioned property. Please Contact J.Sivanesan, Advocate, Contact No. 9393099915 within 10 days from date of publication of this notice.